అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 168 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 18 గురువారం జులై 2024 పేజీలు: 11 వెల: రూ. 6/-

# టీడీపీకి పూర్వవైభవం



### చంద్రబాబు పర్యటనతో పార్టీ బలోపేతానికి అడుగులు
### సొంత గూటికి రానున్న పలువురు నేతలు
### పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్న బాబు
### ఇద్దరు బీఆర్ఎస్ నేతలు పార్టీలో చేరేందుకు కసరత్తు
### పొలిటికల్ సర్కిల్‌లో హాట్ టాపిక్

> రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం ఏపీలో చంద్రబాబు సర్కార్ తిరుగులేని విజయం సాధించడంతో మళ్లీ సొంతగూటికి వెళ్లాలని నామా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.పారిశ్రామిక వేత్తగా రాజకీయాల్లో సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న నామా నాగేశ్వరరావుకు ఖమ్మం జిల్లాలో గట్టి పట్టుంది. టీడీపీకి కూడా ఆ జిల్లాలో క్యాడర్ ఎక్కువగా ఉండటం, ఖమ్మంలో బీఆర్ఎస్ పెద్దగా బలం లేకపోవడంతో నామా మళ్లీ టీడీపీలో చేరాలని అనుచరులు ఒత్తిడి చేస్తున్నారని అంటు న్నారు.అటు బాబుతోనూ సత్సం బంధాలు ఉండటం కూడా కలిసివస్తుందంటున్నారు.

హైదరాబాద్, జూలై 17 తెలంగాణలో బలపడేందుకు తెలుగుదేశం పార్టీ పక్కా వ్యూహంతో ముందుకు పోతోందా?? గతంలో పార్టీని వీడిన సీనియర్లను మళ్లీ సొంతగూటికి రావాలని ఆహ్వానిస్తుందా? ఇప్పటికే మాజీ మంత్రి మల్లారెడ్డితో టచ్‌లో ఉన్న టీడీపీ అధిష్టానం.. మరో సీనియర్ నేతతోనూ టచ్‌లోకి వెళ్లిందా? టీడీపీ అధిష్టానమే చొరవ చూపుతోందా? లేక మాజీ నేతలే తెలంగాణలో టీడీపీ ద్వారా పూర్వ వైభవం కోసం ప్లాన్ చేస్తున్నారా?ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత తెలంగాణలో తెలుగుదేశం బలోపేతానికి అడుగులు పడుతున్నాయి. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తేవాలని చంద్రబాబు కసరత్తు చేస్తున్న సమయంలోనే.. పలువురు నేతలు టీడీపీలోకి వస్తామంటూ వర్తమానం పంపుతుండటం చర్చనీయాంశమవుతోంది. ముఖ్యంగా ఒకరిద్దరు బీఆర్ఎస్ సీనియర్ నేతలు తెలుగుదేశంలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాజీ మంత్రి మల్లారెడ్డి టీడీపీలోకి వెళతారనే ఊహాగానాలు వినిపిస్తుండగా, ఇప్పుడు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు కూడా టీడీపీలో చేరేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు చెబుతున్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన నామా నాగేశ్వరరావు గతంలో టీడీపీ నుంచే బీఆర్ఎస్‌లోకి వచ్చారు. ఇప్పుడు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం ఏపీలో

మిగతా 2లో

# మరో అల్పపీడనం..!

### 21 వరకు తెలంగాణలో అతిభారీ వర్షాలే..!



బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..! ఈ నెల 21 వరకు తెలంగాణలో అతిభారీ వర్షాలే..! రాగల ఐదురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 19 నాటికి పశ్చిమ మధ్య ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం పేర్కొంది.

2

# రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది

### కెసిఆర్ లాగా రైతులను మభ్యపెట్టడం లేదు
### కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు వివరించాలి
### సిఎం రేవంత్ రెడ్డి



రుణమాఫీ పేరుతో కెసిఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదని అందుకే ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామని సిఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

2

# మాజీలయ్యే వరకు నిద్రపోం

### స్వార్థానికి పార్టీని వీడినంత మాత్రాన నష్టం లేదు
### నమ్మకద్రోహం చేసిన గూడెం మహిపాల్‌రెడ్డి
### మాజీ మంత్రి హరీష్ రావు



తమ పార్టీ మారి, కాంగ్రెస్ పంచన చేరిన ఎంఎల్ఎలను మాజీలను చేసేవరకు విశ్రమించబోమని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీష్ రావు స్ప ష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం లో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆద ర్శ్ రెడ్డి నివాసంలో పటాన్చెరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.

2

# హైదరాబాద్‌లోనూ టీ స్క్వేర్...

### కాంగ్రెస్ మార్క్ కోసం ప్రభుత్వం కసరత్తు
### హైదరాబాద్ సిగలో మరో ల్యాండ్ మార్క్
### న్యూయార్క్‌లో ఉన్న టైమ్స్ స్క్వేర్ తరహాలో.. హైదరాబాద్‌లో
### టెండర్లు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల

హైదరాబాద్, జూలై 17 తెలంగాణ రాజధాని, విశ్వనగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ అంటే అందరికీ గుర్తుకు వచ్చేది చార్మినార్, గోల్కొండ కోట, హైటెక్‌సిటీ.. తదితర కట్టడాలు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ పలు ఐకానిక్ కట్టడాలు నిర్మించింది. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త సెక్రటేరియట్ భవనం, అమరవీరుల స్థూపం, భారీ అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువుపైన కేబుల్ బ్రిడ్జ్, పోలీసుల కమాండ్ కంట్రోల్ టవర్, టీ?హబ్ ఇలా పలు ల్యాండ్ మార్క్ కట్టడాలను నిర్మించి.. హైదరాబాద్‌కు కొత్త అందాలు తెచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన

మిగతా 2లో



# నైనీ బొగ్గు బ్లాక్ పనుల్లో వేగం పెంచాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

2



# రూ.300 కోట్లతో స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా రూ.300 కోట్ల వ్యయంతో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రపంచంలోని పది ప్రఖ్యాత యూనివర్సిటీలు ముందుకువచ్చాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

2



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది

హైదరాబాద్: రుణమాఫీ పేరుతో కెసిఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అందుకే ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అని ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు వివరించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండని, దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని అన్నారు.

## నైనీ బొగ్గు బ్లాక్ పనుల్లో వేగం పెంచాలి

హైదరాబాద్ : సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శిరోనాల్డ్ రోస్, సింగరేణి ఎన్.బలరామ్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలన్నారు. స్థానికు ల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పని చేయాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్‌కు ఇప్పటికే అన్ని అనుమ తులు లభించాయి. ఈ నేపథ్యంల సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్య మంత్రి సాను కూలంగా స్పందించారు.కావున ఆ రాష్ట్ర అటవీశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కాలక్రమ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

## రూ.300 కోట్లతో స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు

హైదరాబాద్: తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా రూ.300 కోట్ల వ్యయంతో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రపంచంలోని పది ప్రఖ్యాత యూనివర్సిటీలు ముందుకువచ్చాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా 25 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహించే 'ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్(ఐఎస్ ఎఫ్) ', టెక్సస్ కేంద్రంగా ఉన్న 'స్టార్టప్ రన్ వే' సంస్థల ప్రతినిధులతో సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. అంతర్జాతీయంగా స్టార్టప్ లను ప్రోత్సహించే ఈ రెండు సంస్థలకు అమెరికా లోని యూనిర్సిటీ ఆఫ్ టెక్సస్, యూకెలోని లండన్ బిజినెస్ స్కూల్ లాంటి పది ప్రఖ్యాత స్కిల్ యూనివర్సిటీలతో శిక్షణకు సంబంధించిన ఒప్పందాలున్నాయి. సెప్టెంబర్ 26-28 ల మధ్య నగరంలో జరిగే ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ సదస్సు లో ఈ యూనివర్సిటీల ప్రతినిధులు కూడా పాల్గొంటారని శ్రీధర్ బాబు తెలిపారు.

ఐఎస్ ఎఫ్ ఛైర్మన్ డా. జె.ఎ.చౌదరి, డైరెక్టర్ శేషాద్రి వంగల ఆధ్వర్యంలో టెక్సస్ రిచర్డ్ సన్ సిటీ, ఫ్రిస్కో సిటీల ప్రతినిధులు తనను కలిసి తెలంగాణాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ'లో సంయుక్తంగా కార్యకలాపాలు చేపట్టడానికి ఆసక్తి వ్యక్తంచేసారని ఆయన వివరించారు. అమెరికా, బ్రిటన్ కు చెందిన కంపెనీలు ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు సంధానకర్తలుగా ఈ ప్రతినిధులు వ్యవహరిస్తారని వెల్లడించారు. తెలంగాణాలోని స్టార్టప్ కంపెనీల ఉత్పత్తులకు అమెరికాలో మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడానికి సహకరిస్తారని అన్నారు. తమ ప్రభుత్వం స్టార్టప్ ఫ్రెండ్లీ వాతావరణాన్ని ఇప్పటికే ఏర్పరిచిందని తెలిపారు. శ్రీధర్ బాబును కలిసిన ప్రతినిధి బృందంలో టెక్సస్ లోని ఫ్రిస్కో నగరం మాజీ మేయర్ మహెర్ మేసో, రిచర్డ్ సన్ సిటీకి చెందిన ప్రతినిధులు క్రిష్ షాక్లెట్, గ్రెగ్ సోవెల్, స్టార్టప్ రన్ వే వ్యవస్థాపకుడు మహేశ్ నంద్యాల, సిఓఓ రవీంద్ర రెడ్డి, చిన్మయ్ దాస్, జ్యోత్స్న కొండపులి, అర్చన చిందం, ఐఎస్ ఎఫ్ తరపున వేణుమాధవ్ గొట్టుపుల్ల తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోనూ టీ స్క్వేర్...

కాంగ్రెస్ పార్టీ కూడా తమ మార్కు ఉండాలని భావిస్తోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా, తమ పాలనకు గుర్తుగా మిగిలేలా మరో ఐకానిక్ కట్టడం నిర్మించాలని యోచిస్తోంది. అగ్రరాజ్యం అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న టైమ్స్ స్క్వేర్ తరహాలో.. హైదరాబాద్‌లో 'టీస్క్వేర్' నిర్మించాలని నిర్ణయించింది. 'టీ స్క్వేర్' నిర్మించి హైదరాబాద్ సిగలో మరో ఐకానిక్ ల్యాండ్ మార్క్‌ను చేర్చాలని రేవంత్‌రెడ్డి సర్కార్ భావిస్తోంది.కాంగ్రెస్ సర్కార్ నిర్మించ తలపెట్టిన టీస్క్వేర్ నిర్మాణం కోసం ప్రభ్వుం టెండర్లు కూడా పిలిచింది. ఆకాశాన్నంటే బిల్డింగులు, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ల్యాండ్ మార్క్‌గా ఉన్న రాయదుర్గం, బయోడైవర్సిటీ ప్రాంతాల్లో టీ స్వేర్ నిర్మించాలని నిర్ణయించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ టెండర్లు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాయద్గుం ప్రాంతంలో.. ఈ టీ?స్క్వేర్ నిర్మించటం వల్ల ఆ ప్రాతానికి మరింత ఆకర్షణ తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. ఈ ప్రాంతానికి టీజీఎస్ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీస్‌లు నడుస్తున్నాయి. మరింత ప్రజాదరణ పొందాల్సి అవసరం ఉన్న నేపథ్యంలో రాయదుర్గంలో వినోద కేంద్రాలు, కొలాబరేషన్ జోన్స్, వాణిజ్య కూడళ్లతో కూడిన ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారాలని ప్రభుత్వం భావిస్తోంది.న్యూయార్క్‌లో టైమ్స్ స్వేర్ నిర్మాణంతో అక్కడ వాణిజ్య కూడలి అభివృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో టీ?స్వేర్ నిర్మాణంతో తెలంగాణలోని రాయదుర్గం కూడా వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. న్యూయార్క్‌లో ఉన్న టైమ్స్ స్క్వేర్.. వాణిజ్య కూడలిగానే కాకుండా.. పర్యాటక ప్రదేశంగా, వినోద కేంద్రంగా ఉంది. వ్యాపార ప్రకటనలు చేయడానికి డిజిటల్ బిల్‌బోర్డ్‌ల ద్వారా ఈ ప్రాంతం వెలిగిపోతుంది. ఈ క్రమంలోనే.. రాయదుర్గంలోనూ టీ? స్క్వేర్ ద్వారా అలాంటి వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే.. ప్రాజెక్ట్ కోసం పేరున్న ప్రైవేట్ డెవలపర్‌లను గుర్తించి, ఎంపిక చేసేందుకు బిడ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఈ మేరకు టెండర్లను ఆహ్వానించారు.టీ?స్క్వేర్ ప్రకటనతో రాజధాని హైదరాబాద్ వాసుల్లో ప్రత్యేక ఉత్సాహం కనబడుతోంది. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ ఖ్యాతిని మరింతగా మెరుగుపరచడమే కాకుండా ప్రధాన పర్యాటక, వాణిజ్య కేంద్రంగా కూడా మారనుందని నగరవాసులు భావిస్తున్నారు.

## టీడీపీకి పూర్వ వైభవం..?

చంద్రబాబు సర్కార్ తిరుగులేని విజయం సాధించడంతో మళ్లీ సొంతగూటికి వెళ్లాలని నామా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.పారిశ్రామిక వేత్తగా రాజకీయాల్లో సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న నామా నాగేశ్వరరావుకు ఖమ్మం జిల్లాలో గట్టి పట్టుంది. టీడీపీకి కూడా ఆ జిల్లాలో క్యాడర్ ఎక్కువగా ఉండటం, ఖమ్మంలో బీఆర్ఎస్ పెద్దగా బలం లేకపోవడంతో నామా మళ్లీ టీడీపీలో చేరాలని అనుచరులు ఒత్తిడి చేస్తున్నారని అంటున్నారు.అటు సీఎం చంద్రబాబుతోనూ నామా నాగేశ్వరరావుకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసివస్తుందంటున్నారు. ఆర్థిక బలం ఉన్న నామా, మల్లారెడ్డి వంటివారు పార్టీలోకి తిరిగి వస్తే? రాష్ట్రంలో నిలదొక్కుకోవచ్చని టీడీపీ కూడా ఆశిస్తోందని చెబుతున్నారు. మరోవైపు గత నెలలో హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో నామా నాగేశ్వరరావు పాల్గొనడం ఈ ప్రచారానికి ఊతమిస్తోంది.టీడీపీలో ఉండగా చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన నామా.. రాష్ట్ర విభజన తర్వాత గత్యంతరం లేని పరిస్థితుల్లోనే బీఆర్ఎస్‌లోకి వెళ్లాల్సివచ్చిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. టీడీపీని వీడిన ఏనాడు చంద్రబాబును గాని, టీడీపీని గాని నామా విమర్శించలేదని? ఖమ్మంలో టీడీపీ క్యాడర్‌ను సైతం విస్మరించలేదని గుర్తు చేస్తున్నారు నామా అనుచరులు. స్వతహాగా వ్యాపార వేత్త అయిన నామా? బీఆర్ఎస్‌లో ఉండగా, టీడీపీ క్యాడర్‌కు సహకరించేవారు. దీంతో ఆయన రాకను ఖమ్మం టీడీపీ కూడా స్వాగతిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.మరోవైపు నామాను కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా ఆ పార్టీ కూడా ఆహ్వానిస్తోంది. ఐతే ఇప్పటికే ఖమ్మం జిల్లాలో చాలా మంది సీనియర్ నేతలు ఉండటం వల్ల? తాను ఆ పార్టీలో చేరినా పెద్దగా గుర్తింపు ఉండదని భావిస్తున్నారట నామా నాగేశ్వరరావు. టీడీపీలో చేరి? ఏపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై? తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో కీలకంగా వ్యవహరించొచ్చని ఆశిస్తున్నారట నామా నాగేశ్వరరావు. మొత్తానికి మల్లారెడ్డి తర్వాత నామా నాగేశ్వరరావు కూడా టీడీపీ వైపు చూస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది.

## మరో అల్పపీడనం..!

హైదరాబాద్: తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా నవీపేటలో 154 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. జానకంపేట, ఎడపల్లిలో 120 మిల్లీమీటర్లు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో దహెగాంలో 137 మిల్లీమీటర్లకుపైగా వర్షం కురిసింది. ఈ క్రమంలో రాగల ఐదురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 19 నాటికి పశ్చిమ మధ్య ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.అలాగే, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. గురువారం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ, జనగాం, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 21 వరకు ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

## మాజీలయ్యే వరకు నిద్రపోం

రామచంద్రపురం: తమ పార్టీ మారి, కాంగ్రెస్ పంచన చేరిన ఎంఎల్ఎలను మా జీలను చేసేవరకు విశ్రమించబోమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీష్ రావు స్ప ష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం లో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆద ర్శ్ రెడ్డి నివాసంలో పటాన్చెరు నియోజకవర్గ కా ర్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరీష్ రావుతో పాటు శాసనమండలి మాజీ ప్రొటెం స్పీకర్ భూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీకి నమ్మకద్రోహం చేసిన స్థానిక ఎంఎల్ఎ మహిపాల్ రెడ్డిని మాజీ చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు.తమ పార్టీని కొందరు ఎంఎల్ఎలు తమ స్వార్థానికి వీడినంత మాత్రాన నష్టం లేదన్నారు. గూడెం మహిపాల్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని, మూడుసార్లు టికెట్ ఇచ్చి ఎంఎల్ఎగా గెలిపిస్తే నమ్మకద్రోహం చేశాడని మండిపడ్డారు. పటాన్‌చెరులో మంచి కార్యకర్తలు ఉన్నారని, ఇక్కడ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ గులాబీ జెండానే ఎగరడం ఖాయమని అన్నారు. మీరందరూ కష్టపడితేనే మహిపాల్ రెడ్డి గెలిచారని, పటాన్‌చెరుకు ఏం కావాలంటే అది ఇచ్చామని, రోడ్లు, తాగునీళ్లు, స్టేడియం వంటి ఎన్నో అందించి నిధులు వరద పారించామని గుర్తు చేశారు.'గూడెం' పోయినా గుండె ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. 2001లో కెసిఆర్ పిడికెడు మందితో ఉద్యమాన్ని ప్రారంభించారని, అప్పుడు కూడా కుట్రలు జరిగాయని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన 12 మంది ఎంఎల్ఎలను తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ఫలించలేదని, న్యాయం గెలిచిందని, కెసిఆర్ 14 ఏళ్లు పోరాడి, రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందన్నవాళ్లు తర్వాత కనిపించకుండాపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏం జరిగిందో ప్రజలందరూ గమనిస్తున్నారని, కెసిఆర్ పాలనను, కాంగ్రెస్ పాలనతో పోల్చుకుంటున్నారన్నారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టండి అన్న రేవంత్ తనే ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారని వ్యాఖ్యానించారు. రుణ మాఫీ విషయంలోనూ ద్వంద్వవైఖరి రైతులను మోసగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, జీవో ఇచ్చేది ఒకరకంగా నోటి మాటలు మరోలా ఉన్నాయని ఆరోపించారు.

గడచిన ఆరు నెలలుగా కాంగ్రెస్ మోసపూరిత బుద్ధి బయటపడిందని, ఆరు నూరైనా సరే రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్సేనని, అంతా ధైర్యంగా ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు, ఏ ఎన్నికలు వచ్చినా కష్టపడి పనిచేసి గెలుద్దామని కార్యకర్తలకు ఉత్తేజానిచ్చారు. కాంగ్రెస్ దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఐదేళ్లకు మించి అధికారంలో లేదని, ఆరు గ్యారంటీల్లో ఒక్కటీ సరిగ్గా అమలు కాలేదు. ఫ్రీ బస్సు అంతా తుస్సే అని, ఆ బస్సులోనూ లొల్లులే ఉన్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ లీడర్లను వదిలిపెట్టరని, పరిపాలన స్తంభించిందని, జీతాలు అందక పాలేంటే.. నీళ్లేంటో తెలిసిపోతోందన్నారు. పార్టీ మారిన చోట ఉప ఎన్నికలు కచ్చితంగా వస్తాయని, దానికి ఇప్పట్నుంచే సిద్ధం కావాలని, పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర విజేత

# జూరాల కుడి కాలువకు నీటిని విడుదల చేసిన గద్వాల ఎమ్మెల్యే

**అక్షర విజేత ధరూర్:** కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు నీరు విడుదల చేయడం జరిగినది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో పాలమూరు జిల్లా కరువు జిల్లాగానే కష్టాలను, కన్నీటిని దిగమింగుకుని ఇక్కడి జనం బతుకు జీవుడా అంటూ వలసలు వెళ్లేలా చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాలమూరు బిడ్డల తెగువ చూసిన ఒకప్పటి వలసల జిల్లా పాలమూరు ఇప్పుడు అన్నపూర్ణగా మారిందన్నారు. కరోనాతో అల్లాడుతున్న ప్రజల ఆకలిని....అవసరాలను తీర్చేందుకు ముందుకొచ్చిందన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేశామని, రైతులకు రైతుబంధు, వ్యవసాయానికి 24గంటలు ఇవ్వడంతో పాటు.. సాగు నీటి అవసరాల కోసం రిజార్వయర్‌లను పూర్తి చేసి వ్యవసాయానికి పెద్ద పీట వేసిందన్నారు. సాగునీటిని అవసరాల కోసం కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్న నారాయణ పూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోంది. ఇవాళ నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు.

గద్వాల జిల్లా రైతాంగం 30 ఎకరాల నుండి 50 ఎవరాల వరకు సాగునీరు రైతులకు పుష్కలంగా అందించడం జరుగుతుంది. రైతులు పంటను పండించుకోవడానికి నీటిని విడుదల చేయడం జరిగింది, కావున రైతులు నీటిని వృధా చేయకుండా క్రమ




పద్ధతిలో వాడుకోవాలని సూచించారు. నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు.

అయితే నీటి విడుదలతో ధరూర్, గద్వాల, మానవపాడు, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాం రెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, బషీర్, నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చి మాటను నెరవేర్చిన తెలంగాణ ప్రభుత్వం

**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:** రైతులకు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేకాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతులతో కలిసి ధరూర్ మండలం చింతరేవుల గ్రామ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది.అందులో భాగంగా రేపటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి విడతగా రైతులకు లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుంది. ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకోవడం జరుగుతుంది.ఇచ్చిన మాట ప్రకారం 2



లక్షరుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున గద్వాల రైతాంగం తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి రెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, శివారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, పూడూరు చిన్నయ్య , నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ రేపటినుండి ప్రారంభం

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2 లక్షల రైతు రుణమాఫీని రేపు జులై 18 వ తారీకు నుండి మొదలై ఆగస్టు 15 లోపు పూర్తి చేస్తుందని ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులైన డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఐజ పట్టణ పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి వెల్లడించారు.



ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న మాట నిలబెట్టుటకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేపటినుండి అనగా జులై 18 తారీకు నుండి ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయిలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి మాట్లాడుతూ..గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ చేయలేని విధంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్ల తో రైతు రుణమాఫీ చేస్తుందన్నారు.

రెండు పర్యాయాలు పది సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఉన్న టిఆర్ఎస్ 28 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రైతుల ఉసురు పోసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే 31 వేల కోట్ల రుణమాఫీ తో రైతుల రుణం తీర్చుకుందన్నారు.రైతుల అభివృద్ధిని కోరి రైతు సుస్థిరతకై నిజమైన రైతుకు ఏలాంటి ఆంక్షలు లేకుండా పాసుబుక్కు గలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందన్నారు. ప్రతిపక్షమైన బిజెపిని విమర్శిస్తూ.. బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కు 18 నియమ నిబంధనలు పెడితే తప్పు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీకి చూపిన మార్గదర్శకాలను తప్పు పట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాణిమ్మ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిలేటి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్, , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాలి రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సురేష్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, మహిళా అధ్యక్షురాలు సులోచనమ్మ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, మేకల నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు పాండురంగ, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు బసవరాజు ,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు షాలు ,నాయకులు రవీందర్, ఉప్పల క్యాంపు మహేష్, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో**

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు ఎమ్ ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వప్రజా సంక్షేమ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ మండల అధ్యక్షులు బుర్ల వెంకటయ్య జడ్చర్ల టౌన్ అధ్యక్షుడు మినహాజోద్దీన్ మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం నిత్యానందం మల్లీ షాకీర్ రవిశంకర్ లక్ష్మమ్మ కౌన్సిలర్లు ఎర్ర ఆనంద్ అనుప కృష్ణయ్య కాజా అలీముద్దీన్ తుంగ రఘు ఎమ్.మల్లికార్జున్ రమేష్ బిన్నీ భాస్కర్ రెడ్డి కయ్యూం పవన్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు 60 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది.

# సాయన్న జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:**

మహబూబ్నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో ఉన్న పండుగ సాయన్న జయంతి సందర్భంగా విగ్రహానికి హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ కోటకద్ర వెంకటేష్ మరియు కరాటే విద్యార్థులు విద్యార్థినిలు వారి విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది

# స్వయంకృషితో అభివృద్ధి చెందుతున్న నాగారం మహిళలు,

## రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం నాగారం గ్రామం ఎన్టీఆర్ తండాలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ షాప్ సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం, చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో క్రాంతి మేడం, మాట్లాడుతూ నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరంలో నేర్చుకొనితమ సొంత కృషితో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ కొనుక్కొని వ్యాపారం మొదలు పెడుతున్న మొదటి మహిళ చేటమోని రాజేశ్వరి కుమార్ . బాగా అభివృద్ధి చెందాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ సార్ . రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా .ట్రైనింగ్ మాస్టర్ మల్లెలసబిత. నాగారం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి బండారి లావణ్య లింగం ముదిరాజ్. డ్వాక్రా స్వయం సహాక సంఘాల అధ్యక్షురాలు మరియు చైర్మన్ అమీర్పేట స్రవంతి . తదితరులు డ్వాక్రామహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు



## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**అక్షర విజేత మల్దకల్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.మల్దకల్ మండలానికి చెందిన 3 మంది లబ్ధిదారులకు 51,000 (యాభై ఒక్క వేల రూపాయలు) మంజూరైనది రాజేశ్వరి నర్సింహా రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 30000 రూపాయల చెక్కును.పోల్కంటి రెడ్డి వెంకట్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 10500 రూపాయల చెక్కును.ప్రసన్న చంద్రశేఖర్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 10500 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి ,కురుమన్న , రామాంజనేయులు, దౌలన్న, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన రైతు రాజు మరణించారు వారి కుటుంబ సభ్యులకు భార్య లలిత ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా 5 లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు.ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధాకృష్ణన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాముడు, కురుమన్న, నాగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి వారిని దర్శించుకున్న శాసన సభ్యులు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** బెజ్జూర్ మండల కేంద్రంలో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా రంగనాయక స్వామి, శ్రీ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి, శివ పార్వతులను సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్లానింగ్ కమిటీ బోర్డు మెంబర్కోండ మనోహర్ గౌడ్, ఎంపిపి కొప్పుల శంకర్, జూడి దిగంబర్, భాస్కర్ రాజ, సామెర తిరుపతి, శ్రీనివాస్ మహేష్, బెనికి శ్యామ్ సుందర్, తదితరులుపాల్గొన్నారు.



## "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

**అక్షర విజేత నేలకొండపల్లి** ఖమ్మం రూరల్ : పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్



లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో గురు పౌర్ణమి మహోత్సవాలు

### శని,ఆదివారాలు రెండు రోజుల పాటు మహా యజ్ఞ-యాగములు

**అక్షరవిజేత, పాపన్నపేట** తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి పుణ్యక్షేత్రంలో పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా ఈ నెల 20, 21 తేదీలలో రెండు రోజులపాటు శ్రీ వనదుర్గా భవాని ప్రీత్యర్థం శ్రీ గురుదత్త యగసహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గా మహావిద్య, యాగ మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఏడుపాయల ఆలయ పాలక మండలి చైర్మన్ ఎస్ బాలాగౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్- ఏడుపాయల ఆలయ కార్య నిర్వహణ అధికారి డి కృష్ణ ప్రసాద్, క్రతు నిర్వాహకులు చండీ పీఠం శ్రీ మాత చారిటబుల్ ట్రస్ట్ త్రిషక్యాత్మక పరమ శివానందులు కొంకపాక రాధాకృష్ణమూర్తి- సీతా కుమారి లు తెలిపారు. కంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో- రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి శుభాశీస్సులతో సకల జన సంరక్షణార్థం, షడ్విధ ఈతి బాధ నివారణార్థం,విశ్వ మానవ కళ్యాణం కొరకు, పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా శని ఆదివారాల్లో ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20 శనివారం ఉదయం మంగళవాయిద్యం, వన దుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకం, విశేష అలంకరణ, వనదుర్గాదేవి అమ్మవారికి సారే సమర్పణ, తీర్థప్రసాద వినియోగములు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనం, రిత్విక్ కరణం, దీక్షాధారణ, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, త్రిశక్త్యాత్మక, చండి వనదుర్గా పూజ ప్రధాన కలశ స్థాపనలు, అనుస్థానములు, పారాయణలు జరుగుతాయన్నారు. సాయంత్రం అగ్ని మథనం, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన హెూమములు, గణపతి, సౌర నరసింహా, రుద్ర వనదుర్గ మహా విద్య యాగములు, రాత్రి 8 గంటలకు మహా



నివేదన, మంత్రపుష్ప నిరాజనంలో తీర్థ ప్రసాద వినియోగములు ఉంటాయన్నారు. రాత్రి నుండి ఉదయం వరకు లక్ష్మి బీజ సంపుటిత, అహెూరాత్ర శ్రీ సూక్త పారాయణములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యం, వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకం,విశేష ఫలముల అలంకరణ, ఉదయం ప్రాతః కాల అర్చన,పూర్వక ఉత్తరాంగ సహిత వనదుర్గా షడ వరనార్చనలు, శక్తి పంచాయతన, పూర్వక శ్రీ దత్త యాగం, మహా పూర్ణాహుతి, సుహాసిని పూజ, వటుక పూజ, బాల పూజ, దంపతీ పూజ, అవబృందం, ఆశీర్వచనం యజ్ఞ ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించబడునని తెలిపారు. రెండు రోజులపాటు గణపతి అర్చన, సూర్య నమస్కారములు, లక్ష్మీ నరసింహ పారాయణం, మహన్యాస పూర్వక, నవగ్రహ, పాశుపత రుద్రాభిషేకములు, వనదుర్గా మహా విద్య, పారాయణలు జరుగుతాయన్నారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి నిర్వహించే యాగములలో పాల్గొని యజ్ఞ ప్రసాదములు స్వీకరించి తరించాలని ఆలయ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, డిప్యూటీ కమిషనర్- ఆలయ ఈఓ డి కృష్ణ ప్రసాద్, క్రతు నిర్వాహకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి- సీతా కుమారి లు విజ్ఞప్తి చేశారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వ్యాపారం మొదలు పెట్టిన మొట్టమొదటి మహిళ చేటామోని.రాజేశ్వరి కుమార్

### స్వయంకృషితో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ రంగంలోఅభివృద్ధి చెందుతున్న పెద్దపులినాగారం గ్రామ మహిళలు"

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం పెద్దపులి నాగారంలో బుధవారం రోజున ఉదయం మహేశ్వరం మండలం నాగారం గ్రామం ఎన్టీఆర్ తండాలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ షాప్ సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో క్రాంతి మేడం మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో పెద్దపులి నాగారం గ్రామంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరంలో నేర్చుకొనితమ సొంత కృషితో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ కొనుక్కొని వ్యాపారం మొదలు పెడుతున్న మొదటి మహిళ చేటమోని రాజేశ్వరి కుమార్ బాగా అభివృద్ధి చెందాలని కొనియాడారు.....



ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ సార్. రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా.ట్రైనింగ్ మాస్టర్ మల్లెల.సబిత పెద్దపులినాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ డ్వాక్రా స్వయం సహాక సంఘాల అధ్యక్షురాలు మరియు చైర్మన్ అమీర్పేట స్రవంతి. తదితరులు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## రైతులకు రేపే రుణమాఫీ ప్రక్రియ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి




అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:రేపే రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతలలోకి లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులు...రైతన్నలారా సంబరాలకు సిద్ధంకండి : మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జి ఎమ్ అర్)మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే. జి. మధుసూదన్ రెడ్డి (జి ఎమ్ అర్) ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ....వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు వారి ఖాతాలలో రేపు 18 వతేదీ గురువారం సాయంత్రంలోపు రుణమాఫీకి సంబంధించి లక్ష రూపాయలు జమ చేయనున్నట్లు తెలిపారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామని, కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన విధించామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద జల్లడమే ధ్యేయంగా బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేస్తున్నారని, ముఖ్యంగా బిఆర్ఎస్ ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీ డీకే అరుణ కి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు, బిజెపికి కార్పొరేట్లకు పైన ఉన్న శ్రద్ధ రైతులపై లేదని గత పది ఏళ్లలో బీజేపీ పాలనలో కార్పోరేట్లకు లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని కానీ ఒక్క రూపాయి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతు చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేసిన రైతులను కాల్చి చంపిన బీజేపీ పార్టీ నాయకులకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు.ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చడం లేదని కొందరు దద్దమ్మలు మాట్లాడుతున్నారని, వారు ప్రజల్లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందా... లేదా తెలుసుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే సీలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ నెరవేర్చమని రేపటినుండి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.47 లక్షల మంది రైతులకు, రూ.31 వేల కోట్లతో ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ జరుగుతుందని ఇది చరిత్ర అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, మహబూబ్నగర్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్, మహబూబ్నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జె. చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫహీం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్, హుస్సేన్అనే ముస్లింవీరుల త్యాగమే మొహరం

**పెద్దపులి నాగారం గ్రామంలో కులమతాలకు అతీతంగా మొహరం పండుగ వేడుకలు**

అక్షర విజేత మహేశ్వరంరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామంలో ఉదయం 4 గంటల నుండి నందిపల్లి గ్రామంలో ఉన్నటువంటి సవారి వచ్చి పెద్దపులి నాగారంలో ఉన్న సవారిలాలతో హిందువులు మరియు ముస్లింలు అందరూ కలిసి వేడుకలు జరుపుతూ... అక్కడి నుండి పెద్ద గోల్కొండ గ్రామం నుండి నందు పల్లి మీదుగా తిరిగి పెద్దపులి నాగారం గ్రామంలో సాయంత్రం 5 గంటల సమయంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం మొక్కలు సమర్పించుకోవడం జరుగుతుంది,హసన్ హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక త్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమాన్ని మొహరం.. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో హసన్ హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే మొహరం... ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో దీనిని జరుపుకుంటారు పది రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఇస్లాంలో కు సంబంధించిన ప్రవర్చనాలు మహమ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి. హిజ్రీ శకం ప్రకారం మొహరంను మొదటి నెలగా పరిగణిస్తారు. చంద్రుడి కలల ఆధారంగా ఈ మాసానికి ఈ మాసంలోని పదవ రోజులకు చాలా ప్రాముఖ్యం ఉంది ఆ రోజు ఆషూర అంటారు. అషూర గురించి ఎంతోమంది మహనీయులు ఎన్నో విషయాలు తెలియజేశారు మొహరం నెల పదో రోజు నా పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో పెద్ద ఎత్తున హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు గుర్తుగా పంజా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు మొహరం అనేది వాస్తవానికి పండుగ కాదు ఇస్లాం క్యాలెండర్ ప్రకారం తొలి మాసాని మోహరంగా నెలగా పిలుస్తారు అయితే ఈ నెలలోని పదో రోజుకు ఓ ప్రత్యేకత ఉంది.

ఆయన ప్రతిపాదనలు తోసిపుచ్చి

మహమ్మద్ ప్రవక్త ధర్మం కోసం అన్యాయాలను అక్రమాలను నరసించారు. పాలితులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని. జనమంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త మరణాంతరం హజ్రత్ అబూబకర్ సిద్ధిక్,అజిత్రోహల్లి, హజ్రత్ ఉమర్ సైతం సూపర్ పాల అందించారు అయితే వీరి తర్వాత వచ్చిన మావియా చక్రవర్తి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు అనంతరం అజిత్ తనను తాను కలిపాషా ప్రకటించుకుని రాక్షసుల పాలన సాగించాడు. దీంతో అతడి దురాగాతలను హజ్రత్ హుస్సేన్ ఎదిరించి ప్రజల పక్షాన నిలిచాడు.



శాంతి కోసం హుస్సేన్ చేసిన ప్రతిపాదనలను యాజిద్ తోషిపుచ్చి యుద్ధం ప్రకటించాడు మొహరం నెల ఒకటో రోజున ఇరాక్ లో అర్బాలో మైదానంలో యుద్ధం మొదలైంది. ఈ యుద్ధంలో అజిత్ సైతం హుస్సేన్ తో పాటు అతని కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురి చేసి మహిళలను పసి పిల్లలను సైతం వాసవికంగా హతమార్చింది మొహరం నెల 10వ రోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమామ్ సైతంను శత్రు సైతం చుట్టుముట్టింది ప్రార్థనలో భాగంగా సజ్జ చేస్తున్న సమయంలో భూములపై అంచడంతో వెంటనే శత్రు సైన్యం హుస్సేన్ ను శిరస్సును ఖండించింది హుస్సేన్ తలతో సైతం ఊరేగుతూ విజయోత్సవం జరుపుకుంటుంది.

అప్పటి సంప్రదాయాలు,

శత్రువుల చేతిలో 70 మంది వరకు మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు అమరులు అయితారు. ఈ సందర్భంలో హజ్రత్ హుస్సేన్ తెగకు శాపం పెడతారు. ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వద్దని అల్లాను ప్రార్థిస్తూ ప్రార్థనలను విడుస్తాడు. యుద్ధానుతారం యాజిద్ తెగకు చెందినవారు పచ్చతాపం చెంది దేవుడా మేము తప్పు చేసాం దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మా చేతులతో హతమార్చం కాబట్టి మమ్మల్ని మన్నించగలమని గుండెల మీద చేతులతో బాధపడుతూ బిగ్గరగా ఏడుస్తూ నిప్పుల పై నడుస్తారు.

అప్పటినుంచి ప్రారంభం అయిన సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులు అయినా సందర్భంగా వారికి సంతాపంగా ఆరవాసులు రెండు రోజులపాటు ఉపవాస దీక్ష పాటిస్తారు. మొహరం నెలలోని 10 11 రోజులలో ఉపవాస దీక్ష పాటించడాన్ని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు మొహరం నెలల్లో ముస్లింలు తమ ఇళ్లల్లో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. ఇస్లాంను వ్యాపింప చేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు సంతాపం తెలిపే ఉద్దేశంతో దీన్ని ప్రకటిస్తారు.

## ఘనంగా పీర్ల పండుగ

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండలం జూపల్లి గ్రామంలో బుధవారం మొహ్రం పండుగా కుల మతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు.జూపల్లి గ్రామంలో పీర్ల పండుగ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సావడి లో పీర్లతోపాటు ఆటపాటలతో డప్పు వైద్యాలతో ఘనంగా ఆడి పాడారు.కొందరు పీర్ల పండుగ సందర్భంగా వేషధారణలో కనిపించారు,పీర్లకు కుల మతాలకు అతీతంగా కుడుక బెల్లం, దట్టీలు భక్తులు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు,నాగర్ కర్నూలు జిల్లా నాయకులు ముస్తఫా ముజీభాయ్,కాంగ్రెస్జిల్లా ఉపాధ్యక్షులుజూపల్లివెంకటయ్యయాదవ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎండి సిరాజ్,గ్రామ యువ నాయకులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన , నాయకులు.



అక్షర విజేత గద్వాల టౌన్:గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి గద్వాల మండలం నాయకులు , మరియు మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన నాయకులు ,కార్యకర్తలు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ రాజారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధాకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాముడు కురుమన్న, నాగరాజు, ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన గద్వాల కాంగ్రెస్ నేతలు



అక్షర విజేత మహబూబ్ నగర్ బ్యూరోవనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించిన గద్వాల కాంగ్రెస్ నేతలు వనపర్తి జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, తాటికుంట చంద్రశేఖర్ రెడ్డి, మల్దకల్ దామ రామకృష్ణులు హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగామార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానం చేశారు గద్వాల కాంగ్రెస్ పార్టీ నేతలు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శ...

**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సడల కరుణాకర్**

అక్షర విజేత గజ్వేల్ :జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన దాచారం రామయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు సడల కరుణాకర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సడల కరుణాకర్ మాట్లాడుతూ బాధిత కుటుంబనికి అండగా ఉంటానని అన్నారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య. యాదగిరి, దాచారం బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సిద్దిపేటలో 4 కేజీల గంజాయి స్వాధీనం

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేటలో 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మధు తెలిపారు. కొహెడ



మండలం బస్సాపూర్ చెందిన బానోత్ తిరుపతి సిద్దిపేటలోని కేసీఆర్ నగర్లో గంజాయి అమ్ముతూ పట్టుబడ్డారు. తిరుపతి తాను తెచ్చిన గంజాయిని అరుణ్, కుమార్, కరుణాకర్, అఖిల్, చందు, గణేశ్ లకు అమ్ముతుండగా పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి 4కేజీల గంజాయి, 9ఫోన్లు, కారు, రూ.23వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు

# బీజేపీ మహాధర్నాను జయప్రదం చేద్దాం



అక్షర విజేత సిద్దిపేటఈ నెల 20న బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేటలో బుధవారం ఈ మేరకు బీజేవైఎం నాయకులతో సమావేశమయ్యారు. జిల్లాలోని నిరుద్యోగులంతా తరలివచ్చి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నిండుకుండల ఆల్మట్టి డ్యాం : గేట్లు తెరవనున్న అధికారులు

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:
కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ గేట్లు



ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్న నారాయణ పూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోంది. ఇవాళ నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్‌కు నీటిని వదలనున్నారు. మరోవైపు తుంగభద్రలో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది..

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

అక్షర విజేత గద్వాల టౌన్:జమ్మిచేడు గ్రామ పరిధిలో గల జమ్ములమ్మ టెంపుల్ దగ్గర గత పది సంవత్సరాల నుండి ఒక మగ వ్యక్తి వయసు అందాజ 65 నుండి 70 సంవత్సరాల మధ్యలో ఉన్న వ్యక్తి భిక్షాటన చేస్తూ ఉండేవాడు అయితే ఇట్టి వ్యక్తి గత రెండు, మూడు రోజుల నుండి ఆహారం తినకపోవడం వల్ల నీరసం వచ్చి అనారోగ్యంతో జమ్ములమ్మ టెంపుల్ దగ్గర గల వాటర్ ట్యాంక్ దగ్గర పడుకొని ఉండి అలాగే మృతి చెందినాడు. ఇట్టి వ్యక్తి మృతి గురించి జమ్ములమ్మ టెంపుల్ జూనియర్ అసిస్టెంట్ రాజలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇతని శవాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరచ నైనది ఇతని ఆచూకీ తెలిసినవారు కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.ఎస్సై గద్వాల్ రూరల్ 87 12670296,సిఐ గద్వాల్ 8712670 298 కాల్ చేయండి

# శోభాయమానంగా శ్రీదేవి- భూదేవి సమేత శ్రీ ఆనంతపద్మనాభ స్వామి

## స్వామివారికి సహస్ర కమళార్చన

## వైభవంగా తొలిఏకాదశి వేడుకలు

## దర్శించుకున్న భక్తజనం



అక్షరవిజేత, పాపన్నపేటపాపన్నపేట మండలపరిదిలోని నాగసానిపల్లి గ్రామము లో కొలువుదీరిన శ్రీదేవి-భూదేవి శ్రీ ఆనంతపద్మనాభ స్వామి వారి ఆలయంలో తొలిఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం ఉదయం ఆలయ అనువంశిక ధర్మకర్తలు, అర్చకులు రావికోటి రామశర్మ, సదాశివశర్మ,శ్రీనివాసశర్మ, శంకర్ శర్మ,శ్రీనాథశర్మ, రావికోటి కుటుంబసభ్యులు స్వామి వారలను వివిధరకాల పూలతో అత్యంత సుదరంగా పట్టు వస్త్రాలతో అలంకరించి సహస్ర కమళార్చనతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ గర్భాలయంలో శ్రీ ఆనంతపద్మనాభ స్వామివారి కి ప్రత్యేక విశేషాలంకరణ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆనంతపద్మనాభ స్వామివారిని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతీ స్వామి దర్శించుకొని హారతి,పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రీ ఆనంతపద్మనాభ స్వామివారి ని దర్శించుకొని తరించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలును , స్వామి వారి అనుగ్రహాన్ని అందజేశారు

# పీర్ల పండగ ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేత అజ్జు యాదవ్

అక్షర విజేత సిద్దిపేటత్యాగానికి,మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగమొహరం పండుగ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లాంకిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పీరీలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అజ్జు యాదవ్ దర్శించుకున్నారు.ఈ పండుగలో పాల్గొన్న కాంగ్రెస్ నేత అజ్జు యాదవ్ మాట్లాడుతూ పీర్ల పండుగ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పండుగని హిందూ ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారని తెలిపారు.తెలంగాణలో మొహర్రం పండుగ ముస్లిం,హిందువుల ఐక్యతకు ప్రతీకగా పీర్ల పండుగగా జరుపుకుంటారు.పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం,మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం మొహరం.ధర్మసంస్థాపన లక్ష్యంగా,నమ్మిన సిద్ధాంతాల కోసం పలువురు ప్రాణాలర్పించిన మాసం మొహర్రం.ధర్మసంస్థాపనార్థం హజ్రత్ ఇమామ్ హుస్సేన్,హసన్‌లు తమ ప్రాణాలను అర్పించి వందల సంవత్సరాలు గడిచినా అమరవీరుల త్యాగాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో స్మరిస్తూ అమరుల త్యాగశీలతకు జోహార్లను అర్పించడం సత్సాంప్రదాయంగా ఆచరిస్తున్నారనీ అన్నారు.
ప్రేమ,త్యాగం,శాంతి సందేశాన్ని తెలిపే మొహర్రం ప్రపంచ మానవాళికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.



# త్యాగానిరతికి సహనానికి మొహర్రం పండుగ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే

అక్షర విజేత మల్దకల్: ఈ గద్వాల నియోజకవర్గ మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా పీర్ల ను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం ఎమ్మెల్యే గ్రామ కార్యకర్త ఇంటికి వెళ్లి సామ్యా మనిషి వల్ల నేలమీద కూర్చొని తేనెటీ విందు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కి శాలువాతో ఘనంగ సత్కరించారు .మ్మెల్యే మాట్లాడుతూ....
అనంతరం శ్రీకృష్ణ దేవాలయం శ్రీకృష్ణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే
అనంతరం.రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి మెలిసి సోదర భావంతో నిర్వహించే ఘనంగా నిర్వహించుకునే పండగ పీర్ల పండుగ నిర్వహించు కొని గ్రామాలలో పేర్లు ఊరేగింపు లో ప్రజలందరూ ప్రజల మధ్య ఐక్యతను, సఖ్యతను గంగా జమునా తేహబీబ్ ను అని తెలిపారు.
అల్లా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను కోరుకోవడం జరిగినది.
ఈ కార్యక్రమంలో పీ ఏ సి ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూం కృష్ణ రెడ్డి గోపాల్ రెడ్డి, అజయ్ ,నారాయణ ,రామకృష్ణ, రాంగోపాల్ ,వీరేష్ నాయక్, రాంగోపాల్, బాసు రాముడు, ప్రవీణ్ ,మహేష్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంబటిపల్లి అమరేశ్వర ఆలయంలో చోరీ

## హుండీ పగలగొట్టిన దుండగుడు.



అక్షర విజేత, మహదేవపూర్:భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం అంబటిపల్లి గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సహిత అమరేశ్వర ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగుడు ఆలయంలో గల రెండు హుండీలు పగలగొట్టి చోరీ చేసే ప్రయత్నం చేశాడు. ఈ యొక్క ఘటన బుధవారం ఉదయం ఆలయ అర్చకులు గోడవర్తి నాగేశ్వర శర్మ అమరేశ్వర అయ్యప్ప ట్రస్ట్ అధ్యక్షులు పుట్ట సూర్యనారాయణకి సమాచారం అందించగా వెంటనే మహాదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన ఎస్ ఐ కే పవన్ కుమార్ ఆలయంలో పగలగొట్టిన హుండీలను పరిశీలించి ఆలయంలో పనిచేస్తున్న వారిని మరియు చుట్టుపక్కల వారిని విచారించడం జరిగింది. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు.అనంతరం క్లూస్ టీమ్ కు సమాచారం అందించగా. భూపాలపల్లి జిల్లాకు చెందిన క్లూస్ టీం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించి వేలిముద్రలు ఫోటోలు సేకరించారు. వాటిని ల్యాబ్ లో టెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిందితుడు ఎవరైనా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలియజేశారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గబ్బు ఘాటు మధ్య ఆరోగ్య సేవలు..!





**మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాకుల నుండి దుర్వాసన**

**- నడిచే దారిలో పారుతున్న మురుగు**

**- రోగులకు అసౌకర్యం అసహనం**

**- కొన్ని నెలలుగా పరిష్కారం కాని సమస్య**

**- ప్రతిరోజు కంపుతో ప్రజలు సతమతం**

**- పట్టించుకోని ఆసుపత్రి పర్యవేక్షణ అధికారులు**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు పాలకులు రకరకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొన్ని సమస్యలతో మాత్రం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రులను ఆధునికరించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న విషయం తెలిసిందే. అయితే వివిధ రకాల చిన్న చిన్న సమస్యలు కళ్ళ ముందు కనబడుతున్న వాటి గురించి సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని వాదన వినిపించడం గమనార్హం.

భద్రాద్రి జిల్లా కేంద్రంలోని నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు గత కొన్ని నెలలుగా పరిష్కారం కావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఆసుపత్రికి పరిసర ప్రాంతాల నుండి ప్రజలు వైద్య సేవలు పొందేందుకు దవాఖానకు రావడం జరుగుతుంది. సేవలు పొందేందుకు ఆసుపత్రికి వస్తున్న వారికి సమస్యలు స్వాగతం పలుకుతుండడంతో వారంతా అసహనాన్ని వెళ్లబుచ్చుతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కరెంటు సమస్య సరిగ్గా లేని మంచినీటి వసతితో పాటు మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకుల దుస్థితి ఇటు రోగులను అటు సహాయకులను పట్టిపీడిస్తోంది. ఈ సమస్యలు రోజుల తరబడి ఉన్న పరిష్కారం కాకపోవడం పట్ల పలువురిని కలవరపెడుతుంది.

**గబ్బు మధ్య ఆరోగ్య సేవలు...**

కొత్తగూడెం ప్రధానాస్పత్రిలో గబ్బు మధ్య ప్రజలకు ఆరోగ్య సేవలు అందుతుండడం బాధాకరం. కొన్ని నెలలుగా ఈ గబ్బు మధ్య వైద్య సేవలు పొందుతున్న ప్రజలు నానా అవస్థలు పడుతున్న పట్టించుకునే దిక్కు లేకపోవడం విచారకరం. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పొంగుతున్న సెప్టిక్ ట్యాంక్ మురుగు...**

పెద్ద ఆసుపత్రి ఆవరణలో రెండు పెద్ద మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకులలో మురుగు నిండిపోయి పొంగిపొర్లి రహదారుల పొంటి పారుతుంది. పారుతున్న మురుగులోనే ప్రజలు నడుస్తూ వైద్యానికి డాక్టర్ల దగ్గరికి రావడం జరుగుతుంది. ఈ మురుగును చూసిన జనం ఉన్న రోగాన్ని తగ్గించుకునేందుకు వస్తే కొత్త జబ్బు అంటుకునే వాతావరణం ఆసుపత్రిలో ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు 300 నుండి 500 మంది వరకు ఈ పెద్ద ఆసుపత్రిలో ఓపి ద్వారా వైద్య సేవలు పొందడం జరుగుతుంది. వీరంతా పొంగుతున్న మరుగుదొడ్ల డ్రైనేజీ నీరు నుండి వెలువడుతున్న దుర్వాసనతో సతమతమవుతున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి పెద్ద ఆస్పత్రిలో ప్రజలను రోగులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మరుగుదొడ్ల కంపు నుండి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం...**

పెద్ద ఆస్పత్రిలో మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంక్ నుండి బయటికి వస్తున్న మురుగునీటి సమస్యపై మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మురుగు తొలగింపునకు ప్రత్యేక లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని పనులు జరగాల్సి ఉందని పేర్కొన్నారు.





## రైతుల రుణమాఫీ తో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**అక్షర విజేత సిద్దిపేట**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు పాలాభిషేకంహరీష్ రావు రాజీనామా చేయాలనీ డిమాండ్డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ గత సాధారణ ఎన్నికల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నట్టుగానే రైతులకు రుణ మాఫీ చేస్తు, కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు.



చిన్నకోడూరు మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజానర్సింహా, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్,చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మీసం నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయమన్నారు. రైతుల అభివృద్ధి కోసం రుణమాఫీతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పిసిసి ప్రెసిడెంట్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నారని అదేవిధంగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేసారు హరీష్ రావు రాజీనామా చేస్తే సిద్దిపేటలో ఓటమి ఖాయమన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ కార్యదర్శి కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చంద్ పాషా, న్సూప్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు, మందపల్లి సంపత్, గుడిమల్ల మల్లేశం, గొట్టిపర్తి చందు, బైరోజ్ రమేష్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్ నాయకులు నాయకులు చిక్కుడు అనిల్, కొలను స్వామి, గొల్లిపల్లి శ్రీనివాస్, కొమ్ము రాజు,జీల రమేష్, రాకేష్, కొలను గణేష్,దేవరాయ చెంద్ర శేఖర్, గాడిచేర్ల సతీష్, కొమ్మరాజుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నెట్టెంపాడు గ్రామం లో భక్తి శ్రద్ధలతో మొహర్రం

**అక్షర విజేత ధరూర్:**ఘనంగా పీర్ల నిమజ్జనన్నవేడుకల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు యూవకులు దరూర్ మండలం మొహర్రం పండుగను జోగులాంబ గద్వాల్ జిల్లా దరూర్



మండలం నెట్టెంపాడు గ్రామవాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. బుధవారం ముస్లింలు ప్రత్యేకంగా ఉపవాసదీక్షలు చేపట్టారు.గ్రామము లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సాయంత్రం పీర్లను పురువీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. పిల్లలు, పెద్దలు కోలాటాలు, ఆటపాటలతో డప్పుచప్పుళ్ల మధ్య పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యూవకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా తొలి ఏకాదశి

శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో
కూచిపూడి భరతనాట్య ప్రదర్శన ఆలయ కమిటీ చైర్మన్ అల్లే



కుమార్ అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండల కేంద్రంలో తొలి ఏకాదశి పర్వదినాన శ్రీ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కూచిపూడి గురువు జానవి రెడ్డి, ఎంఏ , తన బృందంతో భరతనాట్య కార్యక్రమం నిర్వహించారు, భరతనాట్యా ప్రదర్శన చేసిన చిన్నారులకు శ్రీ శివ గంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, భరతనాట్య బృందానికి, అభినందనలు తెలియజేశారు తొలి ఏకాదశి పర్వదినాన రాజరాజేశ్వరి దేవి దేవస్థానంలో కూచిపూడి, ప్రదర్శన కన్నుల పండుగల గ ఉందన్నారు, కళా బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, వారికి శివగంగ ఆలయ మేమంటూ అందించారు ఈ కార్యక్రమంలో, కార్యనివారణ అధికారి ఎన్ మురళీకృష్ణ, ఆలయ ప్రధాన పూజారి విరేష్ పంతులు,మీదింటి యాదగిరి,ఒగ్గ శంకర్, జోల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**అక్షరవిజేత,పాపన్నపేట**రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఇటీవల పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున నలుగురికి బుధవారం అందజేశారు. బాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్రోళ్ల విట్టల్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే రోహిత్ రావు అందజేశారు. యేనే చౌరస్తాలో నామాపూర్ కాంగ్రెస్ కార్యకర్త ఏర్పాటు చేసుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఎమ్మెల్యే రోహిత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## శాంతి భద్రత లను పర్యవేక్షించినడి.ఎస్పి. రఘుచందర్

**అక్షర విజేత, రాయికల్:** రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో మొహర్రం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీ.ఎస్పీ. రఘుచందర్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డి.ఎస్పి.





మాట్లాడుతూ హిందూ, ముస్లింలు కలిపి జరుపుకుంటున్న మొహరం పండగ కు ఎంతో ప్రాధాన్యత ఉందని, మొహర్రం పండుగలో ప్రజలు ఎలాంటి భేదభావాలు లేకుండా కలిసిమెలిసి జరుపుకుంటున్న మొహర్రం అని తెలిపారు. జగిత్యాల డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రఘు చందర్ తో పాటు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి ఉన్నారని రాయికల్ ఎస్సై టి. అశోక్ తెలిపారు.

## తెరుచుకున్న రత్న భాండాగారం..

**అస్వస్థతకు గురైన ఎస్పీ**

**ఒడిషా**ఒడిశాలోని పూరీ క్షేత్రంలో 46 ఏళ్ల తర్వాత రత్న భాండాగారం తెరుచుకుంది. ఒడిశా అధికారుల బృందం ఆదివారం విజయవంతంగా దీనిని ఓపెన్ చేసింది. ఆలయంలోని ఈ రహస్య గదిని తెరిచిన అనంతరం సిబ్బంది లోపలకు జాగ్రత్తగా ప్రవేశించారు. స్నేక్ క్యాచర్స్ తో పాటు వైద్య బృందాన్ని కూడా అక్కడే ఉంచారు. కానీ రత్నభాండాగారం లోపలకు వెళ్లిన ఎస్పీ పినాక్ మిశ్రా అస్వస్థతకు గురయ్యారు. దాంతో వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తలుపులు తెరిచేందుకు ఒడిశా హైకోర్టు మాజీ జడ్జి బిశ్వనాథ్ రథ్, జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాఢీతోపాటు యాఎ సూపరింటెండెంట్ లోపలికి వెళ్లారు. వీళ్లతోపాటు నలుగురు సహాయకులు వెళ్లినట్లు సమాచారం.
కాగా, రత్న భాండాగారంలో నిధిని తరలించేందుకు పెద్ద చెక్క పెట్టెలను ప్రభుత్వం సిద్ధం చేసింది. వాటిని ప్రత్యేక వాహనంలో పూరీ ఆలయం వద్దకు చేర్చారు. పూరీలోని జగన్నాథ ఆలయాన్ని 12వ శతాబ్దంలో నిర్మించారు. ఆలయంలోని రత్న భాండాగారంలో జగన్నాథ స్వామి, సుభద్ర, భలభద్రలకు చెందిన విలువైన ఆభరణాలను భద్రపరిచారు. ఈ భాండాగారాన్ని తెరిచే ముందు కీలకమైన క్రతువు 'ఆజ్ఞ'ను నిర్వహించారు. కాగా, ఈ రహస్య గదిని తెరిచే సందర్భంగా పాములు పట్టే బృందాలను కూడా మోహరించారు. నాలుగున్నర దశాబ్దాలుగా గదిని మూసి ఉంచడంతో, లోపల విషసర్పాలు ఉంటాయన్న అనుమానంతో పాములు పట్టే నిపుణులను సిద్ధంగా ఉంచారు

## 600 ఉద్యోగాల కోసం 25 వేల మంది పోటెత్తారు..

**ముంబయి**దేశంలో ఉద్యోగాలకు ఏ స్థాయిలో కాంపిటేషన్ ఉందో చెప్పేందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది ఓ సంఘటన. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 600 ఉద్యోగాల కోసం ఏకంగా 25 వేల మంది నిరుద్యోగులు తరలివచ్చారు. అంత మంది ఒక్కసారిగా రావడంతో తొక్కిసలాటకు దారి తీసింది. ఇంతకీ ఏంటా ఉద్యోగం.? జీతం ఎంతో తెలుసుకోవాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే..ప్రముఖ విమానాయన సంస్థ ఎయిరిండియా తాజాగా మంగళవారం రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఇందులోని 600 ఎయిర్‌పోర్ట్ లోడర్ల (హ్యాండీమ్యాన్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందుకోసంగాను ఇంటర్వ్యూలు నిర్వహించింది. అయితే కేవలం 600 పోస్టులకు గాను ఏకంగా 25000 వేల మంది నిరుద్యోగులు హాజరుకావడం గమనార్హం. ఇక ఎయిర్‌పోర్ట్ లోడర్ పోస్టుకు ఎంపికైతే రూ. 20 వేల నుంచి రూ. 25 వేల మధ్యే ఉండడం గమనార్హం.

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎస్సై కొండలరావు.

**ఎస్సైకు సన్మానం చేసిన ముస్లిం కమిటీ సభ్యులు .**

**అక్షర విజేత తల్లాడ:**మొహర్రం పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి తల్లాడలో జరిగే వేడుకలకు తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలకు స్థానిక ఎస్సైలు హాజరు కావడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఎస్సై కొండలరావు వారితో కలిసి అసైదుల్లా నినాదాలతో నృత్యాలు చేశారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు హెూమగుండం చుట్టూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సాంప్రదాయం ప్రకారం డాన్సులు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైను ముస్లిం సోదరులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈనెల 18వ తేదీన



వేడుకలు ముగింపు కార్యక్రమం భారీగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్, కమిటీ సభ్యులు షేక్ మహారాజ్, బడే మియా, నన్నేసా, బారేల్లి, బాబు, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ కు మల్లమ్మ కుంట

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి అలంపూర్ లోని తుమ్మెళ్ళ ప్రాజెక్టుకు సంబంధించిన మూడు రిజర్వాయర్లలో ప్రధానమైనటువంటి మల్లమ్మ కుంట రిజర్వాయర్ వెంటనే పూర్తిగా తీర్చాలని రాష్ట్ర మంత్రివర్యులైన నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసిసి సెక్రెటరీ డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ మరియు రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు ప్రభుత్వ సలహాదారుడైనటువంటి ఆదిత్యనాథ్ ని రాష్ట్ర ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ ని
సి యన్ సి. సిఇ.ఎస్ సి స్థాయి అధికారుల సమీక్ష సమావేశం హైదరాబాదులో నిర్వహించి మల్లమ్మ కుంట రిజర్వాయర్ ను దాని ఆవశ్యకతను గురించి రైతుల పంటల గురించి నీటి అవసరం గురించి మరి అన్ని మాట్లాడి తర్వాత త్వరితగతిన పూర్తి చేయాలని ఈ ప్రాంత రైతుబిడ్డగా రైతుల పక్షాన అన్ని విషయాలు తెలిసిన వ్యక్తిగా అనగా అక్కడక్కడ దళిత రైతులు పొలాలు మరియు బీసీఏ పొలాలు వారి ముంపునకు గురైన పొలాలు సరైన మద్దతు ధర విషయం అన్ని విషయాలను కూడా చర్చించి సావధానంగా రైతుల పక్షాన నిలబడి పోరాడుతూ ఉంటున్నటువంటి మన ప్రియతమ నాయకులు అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ కి మరియు రాష్ట్ర మంత్రివర్యులు అయినటువంటి ఉత్తంకుమార్ రెడ్డి కి ఈ రైతుల పక్షాన ఈ ప్రాంత ఆర్డీఎస్ మాజీ చైర్మన్ జి సీతారామ రెడ్డి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.



## ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం

**ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు**
**సింగిల్ జడ్జ్ తో విచారణ చేయించాలి**
**నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి**
**అటాచ్మెంట్ కాదు జైలుకు తరలించాలి**
**బిబి ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని , ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జి కు బాధ్యతలు అప్పగించాలని , నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని , అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారి పై సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి , ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ,



మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి కి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి , ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , నాయకులు దేవల్ల నాగేశ్వరరావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాధాపురం రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు

**వ్యవసాయ శాఖ,ముదిగొండ**

**రేపటి నుండి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభయి**

**అక్షరవిజేత ముదిగొండ:-** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామ రైతు వేదికలో రేపు అనగా తేది 18.07.2024 న మధ్యాహ్నం 3 %గాపీ% గంటలకు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు.రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు



జమ చేయడం జరుగుతుంది. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారు. కావున రైతులు మాధాపురం రైతు వేదిక నుంచి తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని ముదిగొండ మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరుచున్నారు.

# రుణమాఫీ హామీని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నేటినుండే రైతులకు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం**

**లక్షలోపు రైతు రుణాలు ఏకకాలంలో మాఫీ**

**రైతును రాజు చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం**

**సీఎం-మంత్రి వర్గానికి ధన్యవాదాలు**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



అక్షరవిజేత,పాపన్నపేటరైతులను రాజులుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పాపన్నపేట మండల ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక విలేకరులతో మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఏఐసీసీ అగ్ర నాయకులు,

సోనియా, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగిందన్నారు.అందులో భాగంగా రేపటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. మొదటి విడతగా రైతులకు లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గం, ప్రభుత్వానికి కి మెదక్ నియోజకవర్గ ప్రజల తరపున రైతాంగం తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ ఆప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ నరేందర్ గౌడ్, జంగం సతీష్, అమర్ సేన రెడ్డి, బొజ్జ పవన్, పార్సీ నర్సింలు, కర్రోల్ల విట్టల్, పుల్లయ్య, ఇంద్రసేనారెడ్డి, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ గురించి మాట్లాడడం హాస్యాస్పదం

**సబితా ఇంద్రారెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలి తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్**



అక్షర విజేత మహేశ్వరంరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగుడా మున్సిపాలిటీ బీజేపీ నాయకులు మాట్లాడుతూవిద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తుక్కుగుడా లో బీజేపీ మున్సిపల్ చైర్మన్ , నాయకులను సైతం స్టేజి ల పై నుండి నెట్టేసిన సంఘటనలు ఉన్నాయి బి ఆర్ ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు అధికారం అడ్డం పెట్టుకొని ఎవరిని లెక్కచేయలేదు అన్నారు ఇపుడు కాంగ్రెస్ అధికారం లో ఉంటే సబితా పెత్తనం ,ఆటలు సాగడం లేదని అన్నారు నిన్న జరిగిన ఆలయంలో ప్రోటోకాల్ విషయంలో కాంగ్రెస్ నాయకులు బుద్ది బాగా చెప్పారని అన్నారు.సబితా ఇంద్రారెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలి... తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్ అన్నారు.బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో తన ఛాంబర్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్ మాట్లాడుతూ... సబితా ఇంద్రారెడ్డి గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా ముందస్తు అరెస్టులు చెప్పించిందన్నారు.పలుమార్లు తుక్కుగూడ మున్సిపాలిటీలో బిజేపి కౌన్సిలర్లను ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా అవమానించిందన్నారు.సబితా ఇంద్రారెడ్డి ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.సబితా ఇంద్రారెడ్డికి జరిగిన అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖండించలేని స్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధుల విషయంలో ప్రోటోకాల్ పద్ధతిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, జాపాల భావన సుధాకర్ శివ కుమార్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ యువ రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,

అక్షర విజేత షాద్ నగర్షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ యువ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై, పూజా కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే చౌరపల్లి ప్రతాప్ రెడ్డి,ని శాలువా పూల బొకే తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాలరాజు గౌడ్, మల్లేష్ గౌడ్, శేఖర్, తిగపూర్ సాయిలు, విజయ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణ నాయుడును సన్మానించిన ఎర్రుపాలెం కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత ఎర్రుపాలెం:నేడు హైదరాబాదులోరాష్ట్ర హస్త కళల చైర్మన్ గా నూతన బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ నాయుడును ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్ వెళ్లి మర్యాదపురం కలిసి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. చేపట్టిన బాధ్యతలను పరిపూర్ణంగా పాలించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి,భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగ్గుల గోవర్ధన రెడ్డి,మండల కాంగ్రెస్ మీడియా సెల్ ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ,గుడేటి బాబురావు,నంద్రు జనార్దన్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# మనసాన్పల్లిలో మొహరం ఉత్సవాలు



అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండలం మన్సాన్పల్లి గ్రామం పీర్ల పండుగ ఉత్సవాలు హాజరైన వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్ . మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటండి ప్రాణవాయువు పెంచండి ఎస్పై నందికర్

అక్షర విజేత వీపనగండ్ల:వీపనగండ్ల మండల కేంద్రంలోని



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై నందికర్ తన ఇబ్బందితో హరితహారం లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వర్షాలు బాగా కురుస్తాయి. అదేవిధంగా ప్రాణవాయువు పెరుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి,కానిస్టేబుల్ జగన్,నర్సం గౌడ్,హెూంగార్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మేడిపల్లి



అక్షర విజేత,చొప్పదండి:చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య ఇటీవల గల్ఫ్ దేశం సౌదీలో మరణించడంతో వారి దహన సంస్కారాల నిమిత్తం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంని సంప్రదించగా మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భూపాలపట్నం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# హరినామ కీర్తనలతో మారుమోగిన పాండురంగ ఆశ్రమ

**పాండురంగ ఆశ్రమ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )**మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు హైదరాబాదు నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.హరే రామ హరే రామ,రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే అంటూ హరి నామ సంకీర్తనలతో ఆశ్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులకు నిరంతరాయము ఉపహారం టి వసతులు కల్పించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్కు చెందిన కొడకండ్ల రాధాకృష్ణ శర్మ బృందం, చుంచన కోటకు చెందిన లలితామతి శర్మ తదితరుల



కార్యక్రమాలు భక్తి సంగీత విభావరి ఆకట్టుకున్నాయి. బుధవారం సాయంత్రానికల్లా ఎటు చూసినా ఆశ్రమ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసింది. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి లు పాండురంగ ఆశ్రమ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ యజమానులు పూజారులు తెలిపారు.

# రైతు రుణమాఫీ ఏకకాలంలో వెంటనే అమలు చేయాలి ...

**– కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండం శ్రీనివాస్ రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్,**కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే అధికారంలోకి రావడానికి రైతుల మీద కపట ప్రేమ చూపిస్తూ కన్నీరు కారుస్తూ ప్రమాణాలు చేస్తూ రైతులతో ఓట్లు వేయించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం రైతు రుణమాఫీ పైనే చేస్తానని బూటకపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు కావస్తా ఉన్న ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేసిన పరిస్థితి లేదన్నారు.ఎద్దు ఏడ్చిన ఎవ్సం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల మీద కపట ప్రేమ చూపిస్తూ గత ప్రభుత్వం ఏదైతే ఉందో కేసిఆర్ వివరించినటువంటి తీరు ఏ విధంగా ఉందో,ఆయన అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని కోదడం శ్రీనివాస్ రెడ్డి వాపోయారు. ఆగస్టులో చేస్తానటువంటి రుణమాఫీ కి మళ్ళీ షరతులు పెడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే మాఫీ అని,షరతులు పెట్టడం సిగ్గుచేటు అన్నారు.గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్కరి కూడా తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇంతవరకు తెల్ల రేషన్ కార్డు



ఇచ్చినటువంటి చరిత్ర లేదన్నారు.మరి ఏ విధంగా రుణమాఫీకి రేషన్ కార్డుకు సంబంధం పెడుతున్నారని వాపోయారు.రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బండారు మహేష్,సిల్వర్ జనార్ధన్, పంజాల వెంకటేష్,కుమార్ గౌడ్,వడ్డేపల్లి ప్రసాద్,నాయిని సందీప్,వెంకటరెడ్డి,స్వామి, నవీన్,ఆనంద్,సాయిగౌడ్, సాయి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో గురువారం నుండి రుణమాఫీ సంబరాలు

**మొదటి దఫాలో భాగంగా లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం.**

**అక్షర విజేత గజ్వేల్,(మర్కుక్)**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో తేది 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 3గంటలకు ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు.రైతు వేదిక, మర్కుక్ ద్వారా రైతులు వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా కార్యక్రమాన్ని వీక్షించొచ్చు. మరియు రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుంది.రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు.ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు,బ్యాంకు ప్రతినిధులు,మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు మీడియా సోదరులు ఈ సంబరాల్లో పాల్గొంటారు.కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసిన త్రీ టౌన్ పోలీసులు.

**అక్షర విజేత సిద్దిపేట**బుధవారం రోజు తేదీ 17.07 నెల నాడు ఉదయం 05.00 గంటలకు దుద్దెడ గ్రామ స్టేజి వద్ద సిద్దిపేట వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఎమ్ హెచ్ 04 హెచ్ ఎస్1879 నెంబర్ గల వెహికల్ వ్యాన్ గలది బోల్తాపడగ అందులో ఉన్న బియ్యం సంచులు పడిపోయినవి. అట్టి



బియ్యం ప్రజా పంపిణీ రేషన్ బియ్యం (పిడిఎస్ రైస్) అని తెలిసింది. అట్టి బియ్యంను సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల నుండి వికారాబాద్ కు అక్రమంగా తరలిస్తుండగా అట్టి వ్యాను డ్రైవర్ రేగుల రాజు తండ్రి ఎల్లయ్య, వ. 28 సం.లు, గ్రా: నేరేళ్ళ, మం: తంగళ్లపల్లి, జిల్లా: రాజన్న సిరిసిల్ల అనునతను తన వ్యానును అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో అదుపు తప్పి దుద్దెడ గ్రామ స్టేజి మూల మలుపు వద్ద బోల్తాపడినది. అట్టి బియ్యాన్ని జిల్లెల్ల గ్రామనికి చెందిన తాళ్ళపల్లి రాజు అనునతను తక్కువ ధరకు రేషన్ బియ్యన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి గాను వ్యాను ఓనర్ పాండు, క్లీనర్ బెల్లె నితిన్ కుమార్ లతో కలిసి అక్రమ రవాణా చేయుచున్నారు. వ్యాను బోల్తా పడగ దుద్దెడ గ్రామనికి చెందిన కాట మల్లేశం యొక్క చికెన్ సెంటర్, కరెంట్ స్తంభం డ్యామేజి అయినది, వ్యానులో ఉన్న డ్రైవర్ రాజు, క్లీనర్ నితిన్ కుమార్ లు గాయపడినారు. బోల్తాపడిన వ్యానులో నుండి పడిపోయిన (140) క్వింటాళ్ల బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించి తదుపరి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.



## ఘనంగా మొహరం వేడుకలు



**అక్షర విజేత, కంగ్టి** మొహరం వేడుకలు కంగ్టి పట్టణం బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు కంగ్టి చౌరస్తా వద్ద ప్రజలు పెద్ద ఎత్తున పేర్లను దర్శించుకుని కొడుకులు దస్తులు కట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు యువకులు మహిళలు పీర్లను కంగ్టి పట్టణ పూర్వీధిలో ర్యాలీ నిర్వహించారు అధిక సంఖ్యలో హాజరు కావడంతో చౌరస్తా ఏరియా సందడిగా మారింది చౌరస్తా వద్ద మధ్యలో ఆడుతూ మరియు పులి వేషముతో మజ్నా ఆడుతూ ఘనంగా నిర్వహించుకున్న మొహరం ఇందులో భాగంగా షికే హాజీ ,బాబా, అమీన్,చోటు, మొయిన్, యూన్స్, జావేద్,నగేష్, పండరి,బస్వ,గోపాల్, సైలని, ఫరీద్

## ఘనంగా పండుగ సాయన్న జయంతి



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణఅధ్యక్షుడు చీకట్ల గంగరాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తందారులకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బంధుక్ వ్యక్తి బహుజన పక్షాన పోరాటం చేసిన వీరుడని, సమాజాన్ని చైతన్య పరచిన నల్లమల ఉద్యమ వీరుడు భూస్వాముల ఆట కట్టించి పేదల ఆకలి తీర్చిన మనసున్న రారాజు అని కొనియాడారు. అంతేకాకుండా దక్షిణ భారత దేశంలో రెండు కోట్ల పై చిలుకు జనాభా కలిగిన ముదిరాజుల ముద్దుబిడ్డ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోతి తిరుపతి, చీకట్ల కుమార్, బిన వేని లచ్చయ్య, చిల శంకర్, కైలాసం, పిట్టల నరసయ్య, నెవూరి సత్తయ్య, సురేష్, చిల్ల శ్రీనివాస్, భినవేని రాజు, సంతోష్ లు పాల్గొన్నారు.

## కోదాడలో హిజ్రాలకు కౌన్సిలింగ్

కోదాడ పట్టణ పరిధిలోని ప్రజలు జరుపుకునే తమ వివాహ శుభ కార్యాలయాలు, నూతన గృహప్రవేశాలు, వాణిజ్య సముదాయాల, ఓపెనింగ్ ఇతర శుభకార్యాల వద్దకు వెళ్లి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తే సహించేది లేదని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. కోదాడ పోలీస్ స్టేషన్లో హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.అనంతరం మాట్లాడుతూ... కోదాడ పరిధిలో ఉండే హిజ్రాలు శుభకార్యాల వద్దకు వెళ్లి వారిని ఇబ్బందులు గురిచేసినట్లు మాకు ఫిర్యాదు అందినట్లు అయితే సదరు హిజ్రాలపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లమీద వాహనదారులకు ఆపి డబ్బులు అడిగినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఘనంగా తొలి ఏకాదశి

### శిరసనగండ్ల గుట్టలో సామూహిక వ్రతాలు

అక్షరవిజేత,చారకొండ:తొలి ఏకాదశి పర్వదినాన్ని చారకొండ మండలంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం శిరసనగండ్ల గుట్ట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో ఏకాదశి పర్వదినాన్ని మండలంలోని



గ్రామాల ప్రజలు, భక్తులు దేవాలయానికి చేరుకుని ప్రత్యేక ఉపవాసాలతో మొక్కులు తీర్చుకొని, అదేవిధంగా వివిధ గ్రామాలలో ఉన్న దేవాలయంలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.పాడి పంటలు చల్లగా ఉండాలని,వర్షాలు కురవాలని దేవాలయాలలో మొక్కుకున్నారు.సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక సామూహిక వ్రతాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు,పూజారులు వ్రతాలు నిర్వహించారు.దేవాలయ చైర్మన్ రామశర్మ, ఈవో ఆంజనేయులు,మేనేజర్ నిరంజన్,లక్ష్మణ్ శర్మ,మురళీధర్ శర్మ,వేణు శర్మ కోదండరాం శర్మ,వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండ్ల లో కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ

### ఃపాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు ఆశాదీప్ రెడ్డి



అక్షరవిజేత,చారకొండ:కల్వకుర్తి నియోజకవర్గం తాండ్ర గ్రామంలో పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు.బుధవారం కుల మతాలకు అతీతంగా నిర్వహించిన పీర్ల పండుగలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తాండ్ర కాయతి ఆశాదీప్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం యువ నాయకులు ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి పీర్లకు దట్టీలు సమర్పించారు.సందర్భంగా గ్రామాలలో యువతి యువకులు ప్రజలు సావడి దగ్గరికి చేరుకొని కుల మతాలకు అతీతంగా ఆటపాటలతో,కులవృత్తుల వేషాధారణలో కళ్ళ సంబరంగా,డప్పు వాయిదాలతో,కళా ప్రదర్శనతో,ప్రజలు కనువిందు చేశారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా,బాలస్వామి, మహేష్,పరుశు రాం,వెంకటయ్య,అశోక్,సుభాష్ హరీష్,యువతి యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## పొలాల్లో వ్యక్తి మృతదేహం

అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల గంగాధర్ (40) తండ్రి లక్ష్మణ్ బుధవారం కాలకృత్యాలు తీసుకోవడానికి వెళ్లి మారుతి టౌన్షిప్ శివారులో పొలాల్లో మృత్యువాత అటుగా వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై నరేష్ వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి నోటి నుంచి రక్తస్రావం జరిగిందని అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ తెలిపారు.వివరాలు తెలియాల్సింది.

## బీసీల సమగ్ర కుల గణన యాత్రను విజయవంతం చేయండి

### డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

అక్షర విజేత నర్సంపేటరాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ అన్నారు.. బుధవారం నర్సంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో సమగ్ర కులగన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతానికి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని గుర్తు చేయడానికి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులపాటు చేపట్టిన సమగ్ర కుల గణన యాత్రలో భాగంగా ఈనెల 18న అనగా రేపు ఉదయం 10 గంటలకు జరిగే వరంగల్ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కుల గణన యాత్ర సభ



నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు కులాలకు అతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కుల గణన సాధన యాత్ర సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెన్నూరి రవి ఓడపల్లి రమేష్ బేతి భాస్కర్, మోహన్, నీల సుధాకర్, సుధాకర్, గొర్రె వినయ్ తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు వినతిపత్రం అందించిన న్యూ డెమోక్రసీ నాయకులు

అక్షర విజేత చర్లసీతారామ ప్రాజెక్ట్ నీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికి అందలి కానీ ఆ నీరు బయట ప్రాంతాలకు తరలించాలని,సూస్తున్నారనీ ఏజెన్సీ మండలాలపై ముగ్గురు మంత్రులు వివక్షత విడనాడాలని కోరుతూ. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో. చర్ల మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు వినతిపత్రంఅందించారు..ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ.సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్లు 16 మండలాలు ఏజెన్సీ వి ఉంటే కొత్తగా వచ్చిన డిజైన్లు ఒక్క మండలం కూడా నీరు లేదని దీని ద్వారా నీటిని ఖమ్మం ప్రాంతానికి తరలించడం కోసం ఈ ముగ్గురు మంత్రులు పని కట్టుకొని పనులు మొదలు పెట్టించారని, దీనివలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైనటువంటి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని. టేకులపల్లి మండలం రోళ్ళపాడు చెరువు రిజర్వాయర్ గా మార్చాలని బయ్యారం చెరువును రిజర్వాయర్ గా మార్చాలని. దీనితో ఏజెన్సీ మండలాలు సస్యశ్యామలంగా మూడు పంటలు పండుతాయని. తక్షణమే



సీతారామ ప్రాజెక్టునీరుని ఏజెన్సీ మండలాలకు అనుసంధానం చేయాలని. ఎమ్మెల్యేలను మంత్రులను కోరుతున్నామని. దానిలో భాగంగా పూర్తిగా ఏజెన్సీ నియోజకవర్గం అయినటువంటి ఇల్లెందు,భద్రాచలం,పినపాక ఎమ్మెల్యేలు శ్రద్ధ చూపి ఇక్కడ ఉన్నటువంటి రైతుల్ని ఆదుకోవాలని. బీడుగా మారిన పోడు భూములకి సాగునీరు అందించాలని. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటమళ్ళ సతీష్, శ్యాంసుందర్ రాజు. రమేష్ సమ్మయ్య. కనకమ్మ తదితరులు పాల్గొన్నారు,

## అమిర్పేట్ గ్రామంలో ఘనంగా పీర్ల పండుగ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామం మొహరం పీర్ల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, , మాట్లాడుతూ అమీర్పేట్ గ్రామంలో అతి పవిత్రమైన పీర్ల పండుగ కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మహిమలు గళ్ళ పీర్లులను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు పీర్ల దయతో ప్రజలు సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో ఉండాలన్నారు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి అందరూ అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వక్స్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్ . అమీర్పేట గ్రామ మాజీ పోలీస్ పటేల్ మహమ్మద్ అమీరుద్దీన్ పటేల్ . మొహరం ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ పటేల్ . ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మహేశ్వరం మండలం అధ్యక్షుడు షేక్ హాజీ బాబా . అమీర్పేట గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ . మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ పటేల్ . మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప . పిఎసిఎస్ డైరెక్టర్ కొత్తపల్లి దేవారం గౌడ్ . బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్. బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ . గ్రామపంచాయతీ వార్డు మాజీ సభ్యులు. గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.



## రుణమాఫీ సంబరాలు.

### పిఎ సి ఎస్ చైర్మన్ చిన్నంశెట్టి

అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో పిఎ సిఎస్ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ,రేపటి నుండి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం.రేపు అనగా తేది 18.07.2024 న మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రిచే. నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు.రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ మాధ్యమం. ద్వారా రుణమాఫీ రైతుల



ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది.రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు,మంత్రులు, మన స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు. ప్రజాప్రతినిధులు బ్యాంకు ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో. పాల్గొంటారు.కావున రైతులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తప్పనిసరిగా. అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు,

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com